Food and Agriculture Organization of the United Nations

చిన్న తరహా మత్స్య కారులకు సముద్రంలో భద్రత

BOBP

చిన్న తరహా మత్స్య కారులకు సముద్రంలో భద్రత

ఇక్యరాజ్య సమితి యొక్కఆహార మరియు వ్యవసాయ సంస్థ

రోమ్ 2020

Required citation:
ఎఫ్.ఏ.ఓ. 2020. చిన్న తరహా మత్స్య కారులకు సముద్రంలో భద్రత. రోమ్.

This translation was not created by the Food and Agriculture Organization of the United Nations (FAO). FAO is not responsible for the content or accuracy of this translation. The original English edition shall be the authoritative edition.

The designations employed and the presentation of material in this information product do not imply the expression of any opinion whatsoever on the part of the Food and Agriculture Organization of the United Nations (FAO) concerning the legal or development status of any country, territory, city or area or of its authorities, or concerning the delimitation of its frontiers or boundaries. The mention of specific companies or products of manufacturers, whether or not these have been patented, does not imply that these have been endorsed or recommended by FAO in preference to others of a similar nature that are not mentioned.

The views expressed in this information product are those of the author(s) and do not necessarily reflect the views or policies of FAO.

ISBN 978-92-5-133453-9

© **FAO**, 2020

Some rights reserved. This work is made available under the Creative Commons Attribution-NonCommercial-ShareAlike 3.0 IGO licence (CC BY-NC-SA 3.0 IGO; https://creativecommons.org/licenses/by-nc-sa/3.0/igo/legalcode).

Under the terms of this licence, this work may be copied, redistributed and adapted for non-commercial purposes, provided that the work is appropriately cited. In any use of this work, there should be no suggestion that FAO endorses any specific organization, products or services. The use of the FAO logo is not permitted. If the work is adapted, then it must be licensed under the same or equivalent Creative Commons licence. If a translation of this work is created, it must include the following disclaimer along with the required citation: "This translation was not created by the Food and Agriculture Organization of the United Nations (FAO). FAO is not responsible for the content or accuracy of this translation. The original [Language] edition shall be the authoritative edition."

Disputes arising under the licence that cannot be settled amicably will be resolved by mediation and arbitration as described in Article 8 of the licence except as otherwise provided herein. The applicable mediation rules will be the mediation rules of the World Intellectual Property Organization http://www.wipo.int/amc/en/mediation/rules and any arbitration will be conducted in accordance with the Arbitration Rules of the United Nations Commission on International Trade Law (UNCITRAL).

Third-party materials. Users wishing to reuse material from this work that is attributed to a third party, such as tables, figures or images, are responsible for determining whether permission is needed for that reuse and for obtaining permission from the copyright holder. The risk of claims resulting from infringement of any third-party-owned component in the work rests solely with the user.

Sales, rights and licensing. FAO information products are available on the FAO website (www.fao.org/publications) and can be purchased through publications-sales@fao.org. Requests for commercial use should be submitted via: www.fao.org/contact-us/licence-request. Queries regarding rights and licensing should be submitted to: copyright@fao.org.

Translation in Telugu: Nalla Jagannadh

Illustrations and Layout: S Jayaraj and Yugraj Singh Yadava (BOBP-IGO)

విషయసూచిక

అధ్యాయం 1: సాధారణ భద్రత 1

సాధారణ భద్రత 3
డెక్ భద్రత 4
గార్డ్ పట్టాలు మరియు నిచ్చెనలు 14
అగ్ని భద్రత 18
ప్రసరణ 23
వెలుతురు 24
తాళ్ళు మరియు తీగల నిర్వహణ 25
అంతర్జాతీయ సముద్ర సిగ్నల్ జెండాలు 30

అధ్యాయం 2: వ్యక్తిగత భద్రత 31

వ్యక్తిగత భద్రత 33
సిబ్బంది భద్రత మరియు ఆరోగ్యం 58
నౌక నుండి పడకుండా జాగర్తలు 59
ప్రాణ రక్షక ఉపకరణాలు 60
డైవ్ ఫిషింగ్ భద్రత 62

అధ్యాయం 3: స్థిరత్వం 65

స్థిరత్వం 67
నౌక స్థిరత్వాన్ని నిర్వహించడం 70

అధ్యాయం 4: సముద్రంలో మనుగడ 71

ఇంజను వైఫల్యం విషయం లో ఎలా వ్యవహరించాలి 73
లైఫ్ తెప్పలు మరియు లైఫ్ జాకెట్లు 81
ప్రాణ రక్షణకు ప్రత్యామ్నాయ కట్టలు 84
చలి వలన ప్రమాధాలు 85
శరీర ఉష్ణోగ్రతలు తగ్గుదల 86
మునిగి ఉన్న పాదం 87
వేడి బొబ్బలు 88
ఉప్పు నీటి వల్ల ఏర్పడే పుండ్లు 88
శారీరక విధులు 88
నిర్జలీకరణ 88
మతిమరుపు మరియు మానసిక భంగం 89
పరిశుభ్రత 89

అధ్యాయం 5: ముగింపులు 91

చేయదగినవి మరియు చేయరానివి (నిర్ధారణ మరియు విధానాలు) 92
గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన అంశాలు 95
తీర్మానాలు 97

ముందుమాట

చేపలవేటనౌకలో పనిచేసే ఎవరైనా "భద్రతే ముందు" అని గుర్తుంచుకోవాలి. భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. సరైన భద్రతా చర్యలు మనుష్యుల ప్రాణాలను, నౌక దెబ్బతినకుండా కాపాడతాయి. తీవ్రమైన ప్రమాదాలు మరియు గాయాలను నివారించగలవు.ర్యావరణాన్ని కాపాడుతూ లాభదాయకమైన మత్స్య సంపదకు దోహదం చేస్తాయి.

అన్ని ఫిషింగ్ నౌకల యజమానులు, ఆపరేటర్లు మరియు నౌక ప్రధానాధికారులకు తమ సిబ్బందికి భద్రతపై శిక్షణ ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. ఈ సూచనల పుస్తకం మత్స్యకార నౌకలలో సంభవించే ప్రమాదాలు జరగకుండా నిరోధించడానికి ఉపయోగకరమైన ఉదాహరణలను అందిస్తుంది.

ఈ పుస్తకం ప్రధానంగా 12 మీటర్ల కన్నా తక్కువ పొడవు గలనౌకలను ఉపయోగించే చిన్న తరహా మత్స్యకారుల కోసం తయారు చేయబడింది. అయినప్పటికీ, చాలా చిట్కాలు 20 మీటర్ల పొడవు గల పెద్ద ఫిషింగ్ నౌకలకు కూడా ఉపయోగపడతాయి.

భద్రతా అవగాహన సంస్కృతిని ప్రోత్సహించడానికి ఇది సరళమైన రీతిలో వివరించబడింది.

కృతజ్ఞతలు

"చిన్న తరహా మత్స్యకారులకు " సముద్రం లో భద్రత" అనే ఈ మాన్యువల్ ను ఇక్యరాజ్య సమితి యొక్కఆహార మరియు వ్యవసాయ సంస్థ (ఎఫ్.ఏ.ఓ) చేత బే ఆఫ్ బెంగాల్ ప్రోగ్రాం ఇంటర్-గవర్నమెంటల్ సంస్థ (BOBP-IGO) తో కలిసి రూపొందించింది.

ప్రస్తుత పత్రం 2007 లో సునామి పునరావాస కార్యక్రమంలో భాగంగా ఉత్పత్తి చేయబడిన మాన్యువల్ యొక్క నవీకరించబడిన సంస్కరణ, దీనికి ఇటలీ ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. అసలు పత్రాన్ని మిస్టర్ ఎస్. కె. ఎస్. జయసింగ్, మిస్టర్ లలిత్ సేననాయకే, మిస్టర్ అరి గుడ్మండ్సన్ మరియు మిస్టర్ స్టెఫానో థర్మ్స్ తయారు చేశారు. మాన్యువల్ యొక్క ఈ నవీకరించబడిన సంస్కరణను మిస్టర్ ఎస్ జయరాజ్ మరియు మిస్టర్ యుగ్రాజ్ సింగ్ యాదవ్ (BOBP-IGO) మిస్టర్ రేమోన్ వాన్ అన్రూయ్, Ms ఐరిస్ మొన్నెరో మరియు Ms నికోల్ ఫ్రాంజ్ (ఎఫ్.ఏ.ఓ) ల సాంకేతిక మార్గదర్శకత్వంతో తయారు చేశారు.

ఆహార భద్రత మరియు పేదరిక నిర్మూలన (ఎస్ఎస్ఎఫ్ మార్గదర్శకాలు) నేపథ్యంలో "చిన్న తరహా మత్స్యకారుల స్థిరత్వాన్ని భద్రపరచడానికి స్వచ్ఛంద మార్గదర్శకాలు" అమలుకు మద్దతుగా ఈ మాన్యువల్ తయారు చేయబడింది. ఎస్ఎస్ఎఫ్ మార్గదర్శకాలు ఉత్పత్తి మరియు గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ (జిఇఎఫ్) "తూర్పు కరేబియన్ ఫిషరీస్ సెక్టార్ ప్రాజెక్ట్ లో వాతావరణ మార్పుల అనుసరణ" (CC4Fish). కొరకు నార్వే ప్రభుత్వం ఎఫ్.ఏ.ఓ గొడుగు కార్యక్రమానికి అందించిన నిధుల సహకారంతో ఈ పత్రం యొక్క ఉత్పత్తి సులభతరం చేయడమైనది.

అధ్యాయం 1

సాధారణ భద్రత

సాధారణ భద్రత

చిన్న తరహా ఫిషింగ్ నౌకలలో అందుబాటులో ఉన్న స్థలం చాలా పరిమితం. చేపల వేటకు అవసరమైన అనేక ఉపకరణాలు, పరికరాలు మరియు వలలు నౌకలో నిల్వ చేయబడతాయి. చేపల వేట యాత్రను విజయవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన ఐసు, ఎర, మంచినీరు, ఇంధనం మరియు ఆహారం వంటి సామాగ్రి కూడా నౌకలోనే నిల్వ చేయబడతాయి. కొన్ని సార్లు సిబ్బంది వంటకు మరియు వసతికి కల్పించడానికి తగినంత స్థలం ఉండదు. పని మరియు జీవన ప్రదేశం భద్రతకు చాలా ముఖ్యం. నౌక యొక్క నిర్వహణ కూడా భద్రతకు ఒక ముఖ్యమైన అంశం. స్టీరింగ్ మరియు ఇంధన వ్యవస్థలు, నావిగేషనల్ పరికరాలు, నౌక కింది భాగము మరియు ఇంజిన్ సామర్థ్యం వంటి భద్రతా పరికరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం భద్రత కోసం అవసరం.

తెలుసుకోండి: చేపల వేట నౌకాల ప్రమాదాలకు క్రిందివి ప్రధాన కారణాలు:

1. నౌకలో మంటలు
2. నౌక నుండి మనిషి పడటం
3. వ్యక్తిగత ప్రమాదాలు సిబ్బందికి హాని కలిగిస్తాయి
4. పొట్టులో నీరు కారడం
5. ఉన్న స్థానాన్ని కోల్పోయి ఒంటరిగా ఉండండం
6. చేపల వేట ఉపకరణాలు కోల్పోవడం
7. ఇంజిన్ వైఫల్యం
8. స్టీరింగ్ వ్యవస్థ కోల్పోవడం
9. ప్రొపెల్లర్ కోల్పోవడం
10. గేర్ బాక్స్ పాడవటం
11. ఇంధనం కొరత
12. తుఫాను ఎదుర్కోవటం
13. తాగునీరు మరియు సామగ్రి కొరత
14. ఇతర నౌకలతో తాకిడి
15. కమ్యూనికేషన్ నష్టం
16. సముద్రపు దొంగల చేతుల్లో పడటం
17. నౌక భూమిని తాకడం
18. పేలుళ్లు
19. బలమైన గాలులు మరియు ప్రవాహాల తాకిడి
20. మెరుపులు

డెక్ భద్రత

స్లైడింగ్ లేదా ప్రమాదవశాత్తు మారకుండా ఉండటానికి తెరచిన హాచ్ కవర్లు మరియు తలుపులు సురక్షితంగా భద్రపరచబడాలి.
ఉపయోగంలో లేనప్పుడు నీటి గొట్టాలను బ్రాకెట్లలో ఉంచాలి.


ఉపకరణాలు మరియు సామగ్రిని కేటాయించిన ప్రదేశాలలో సురక్షితంగా నిల్వ చేయాలి.
వస్తువులు మరియు ఉపకరణాల నుండి మార్గాలను స్పష్టంగా ఉంచండి.


చిక్కుబడ్డ లేదా కత్తిరించాల్సిన అవసరం ఉన్న లైనులు లేదా వలలను కత్తిరించడానికి వైర్ కట్టర్ మరియు కత్తిని ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచండి.


శుభ్రపరిచే కారకాలుగా మంట పుట్టించగల గేసొలీన్ లేదా ఇతర ద్రవాలను ఉపయోగించవద్దు.
Gasoline

పని ప్రాంతాలు, డెక్స్, ఇంజన్ గది, వీల్ హౌస్ మరియు లంగరు ప్రదేశాలలో ఒక వ్యక్తి జారిపోయే లేదా పడిపోయే మూలకాలు లేకుండా ఉంచాలి.



చేపల నిర్వహణకు మృదువైన ఉపరితలం అవసరమైతే తప్ప, డెక్ లో జారిపడని ఉపరితలం ఉండాలి.







పరికరాల యొక్క అన్నీ బెల్టులు మరియు ఇతర కదిలే భాగాలను సరైన గార్డులతో అమర్చాలి.

పని ప్రదేశాలు, వసతి మరియు సిబ్బంది చురుకుగా ఉన్న ఇతర ప్రాంతాలలో పదునైన అంచులను బహిర్గతం చేయరాదు.


ఇంజన్ వైఫల్యం సంభవించినప్పుడు నావిగేషన్ ని సులభతరం చేయడానికి ఒక తెరచాప, మాస్ట్ లేదా తెడ్డులను ఎల్లప్పుడూ తీసుకువెళ్లాలి.


నౌకను రేవులో కట్టడానికి వచ్చినప్పుడు సురక్షితంగా ఉన్నప్పుడు నిష్క్రమించండి. మీరు చాలా త్వరగా వెళ్ళినట్ల యితే రేవుకి నౌకకు మధ్య జారిపోయే అవకాశం ఉంది.


అక్కడ ఎవరన్నా ఉన్నారా?
హ్యాచ్ లు, కంపార్ట్మెంట్లు లేదా ట్యాంకులు మూసివేయడానికి ముందే ఎవరూ లేరని మరచిపోకుండా చూసుకోండి.


చేపల బురదను తొలగించడానికి డెక్స్ మరియు ఇతర ప్రదేశాలను క్రమం తప్పకుండ కడగాలి. ఇది జారిపోకుండా, పడిపోకుండా సహాయ పడుతుంది.


అన్ని ఉపకరణాలను సురక్షితంగా నిర్వహించండి మరియు నిల్వ చేయండి.



ఆచరణ సాధ్యమైనచోట, డెక్ మీద మ్యాట్స్ వాడండి. అవి కాలికి మంచి పట్టునిస్తాయి.



నౌక కదులుతున్నప్పుడు నీళ్ళు పట్టడానికి బకెట్ ఉపయోగించవద్దు. అది మిమ్మల్ని లాగే ప్రమాదం ఉంది.

చేతి గేలపు త్రాళ్ళు ఉపయోగించే సమయంలో మీ చేతుల రక్షణకు చేతి తొడుగులు ఉపయోగించండి.



ఒంటరిగా ప్రయ్యాణించేటప్పుడు మీరు డెక్ మీదకు వెళ్లాల్సిన ఆవసరం ఉంటే ఇంజన్ గేరులో లేకుండా ఉంచండి. మీరు పడిపోయినా మీ నుండి దూరంగా వెళ్ళే అవకాశం తక్కువ.

గార్డ్ పట్టాలు మరియు సిచ్చెనలు



ఉపయోగించే డెక్ తలుపులు మరియు హ్యాచ్ లు మూసివేయాలి. దిగువ వరదలను నివారించడానికి మరియు సిబ్బంది ప్రమాదవశాత్తూ వాటిలో పడకుండా నిరోదించాలి. మ్యాన్ హోల్ కవర్లు సరిగ్గా మూసివేయబడ్డాయని నిర్ధారించుకోవాలి.






ఉపయోగం లో లేనప్పుడు నిచ్చెనలు మరియు గ్యాంగ్ వేలను కట్టి ఉంచండి.

నిచ్చెనలు ఉపయోగించే ముందు వాటిని ఎలప్పుడు తనిఖీ చేయండి. వాటిని చక్కగా ఉండేలా చూసుకోండి.

మోసే నిచ్చెనలను ఉపయోగించరాదు. ఆ నిచ్చెనలు వాడాలంటే అది సురక్షితంగా కట్టి ఉందని నిర్ధారించుకోండి.



జరగకుండా ఉండడానికి నిచ్చెనలను శుభ్రంగా ఉంచండి.

సిబ్బంది –సభ్యులు నీటిలో పని చేస్తున్నప్పుడు డెక్ మీద నిచ్చెన లేదా తాళ్ల నిచ్చెన సిద్ధంగా ఉంచండి.

పై భాగాలలో పని చేసినప్పుడు బోసన్స్ కుర్చీ ఉపయోగించండి.

అగ్ని భద్రత

సముద్రంలో అగ్ని అత్యంత ప్రమాదకరమైన మరియు ప్రాణాంతక ప్రమాదం. మీ నౌకను ఎలప్పుడు ప్రమాదాల నుండి దూరంగా ఉంచండి. ఇంధనం , వేడి మరియు గాలి అగ్ని కారకాలు. నష్టాలను తగ్గించడానికి వాటిని వేరుగా ఉంచండి.







ఎలక్ట్రికల్ సిస్టమ్ క్రమంలో ఉందని నిర్ధారించండి. ఏదైనా వదులుగా ఉన్న కనెక్షన్, దెబ్బతిన్న మరియు బహిర్గతమైన ఎలక్ట్రికల్ కేబుల్స్, ఓవర్ లోడ్ చేసిన ప్లగ్ ఆవుట్లెట్లను, పాడైన స్విచ్లను వెంటనే భర్తీ చేయండి.

తుప్పు పట్టిన గ్యాస్ నియంత్రకాలను భర్తీ చేయండి. గడువు తేదీకి ముందు లేదా ఏటా గ్యాస్ గొట్టాలను ప్రత్యేకించి అవి ఎండకు మరియు వాతావరణ పరిస్థితులకు గురైనట్లయితే. మార్చండి.



ఉపయోగంలో లేనప్పుడు, అన్ని బర్నర్‌లను ఆపివేసి బాటిల్ నుండి గ్యాస్ రెగ్యులేటర్‌ను తీసివేయండి. ఆమోదించబడిన గొట్టాలను మరియు నియంత్రకాలను మాత్రమే ఉపయోగించండి. వంట కోసం ఉపయోగించే ప్రొపేన్ మరియు బ్యూటేన్ వాయువులు గ్యాసోలిన్ కంటే ప్రమాదకరమైనవి. ఈ వాయువులు గాలి కంటే భారమైనవి మరియు అవి లీక్ అయినప్పుడు నౌక యొక్క దిగువ భాగాలలో కి వెళ్తాయి. వాటిని తొలగించడానికి చాలా కష్టం. ఓపెన్ డెక్‌లో అన్ని సిలిండర్లు సరిగ్గా భద్రంగా ఉన్నాయని నిర్ధారించుకోండి.

వంటగదిలో సరైన సేఫ్ గార్డులను ఉపయోగించండి. పాత్రలను అరలలో లేదా డ్రాయర్లలో ఉంచండి మరియు స్టవ్ మీద గార్డు రైలును ఉపయోగించండి.

వేడి పొయ్యిని ఎప్పుడూ గమనించకుండా వదిలేయకండి. గ్రీజ్ లేదా నూనె సులభంగా మండించి పెద్ద అగ్నిని కలిగిస్తాయి.



మండించే వస్తువులను సిబ్బంది వసతిగృహానికి దూరంగా సరైన కంటైనర్లలో నిల్వ చేయాలి.

మండించలేని కంటైనర్‌లో ఎల్లప్పుడూ జిడ్డుగల రాగ్‌లను నిల్వ చేయండి. అవి నిప్పును పుట్టించవు, కానీ వేడి యొక్క ఇతర వనరులు లేకుండా, ఆకస్మిక జ్వలనం ద్వారా మంటల్లో పగిలిపోవచ్చు.

నౌక యొక్క నియమించబడిన ప్రదేశంలో ధూమపానం అనుమతించబడాలి. ధూమపానం చేసే ప్రదేశంలో ఏదైనా మంటలను ఆర్పేది మరియు ఒక బకెట్ ఇసుక ఉంచాలి. మంచంలో ఎప్పుడూ పొగత్రాగవద్దు.



మంటలను ఆర్పే యంత్రాల వద్దకు సులభంగా చేరుకోవాలి. నౌకలోని ప్రతి ఒక్కరూ అవి ఎక్కడ ఉన్నాయో, వాటిని ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలి. ఆవర్తన తనిఖీలు తప్పనిసరిగా జరగాలి మరియు అవి గడువు తేదీకి ముందే సర్వీస్ చేయించాలి.

ఇంజిన్‌ల నుండి ఎగ్జాస్ట్ పైపులను (అలాగే స్టవ్‌లు) ఘన లేదా చిల్లులు గల మెటల్ షీట్‌తో కవర్ చేయండి.



ఉతికిన బట్టలు, చేతి తొడుగులు, టోపీలు లేదా ఇతర వస్తువులను పొయ్యి మీద ఆరబెట్టవద్దు- అవి పొయ్యిపై పడి మంటలు వచ్చే ప్రమాదం ఉంది.

ప్రసరణ

బ్యాటరీలను బాగా భద్రపరచాలి మరియు వెలుతురు బాగా ఉండే ప్రదేశాలలో ఉంచాలి. బ్యాటరీలను నీటికి దూరంగా ఉంచండి. సిబ్బంది క్వార్టర్స్‌లో బ్యాటరీలను ఎప్పుడూ నిల్వ చేయవద్దు. బ్యాటరీల నుండి వెలువడే పొగలు మరియు వాయువులు పీల్చుకుంటే హానికరం.



సిబ్బంది-సభ్యులు పడుకొనే గదులను తగినంత స్వచ్ఛమైన గాలి వచ్చేలా నిర్మించాలి. ఇంజిన్ గది నుండి వెలువడే ఎగ్జాస్ట్ వాయువులు వచ్చే చోట నిర్మిస్తే ప్రాణాంతకం కావచ్చు.



వెలుతురు

చేపల వేట సమయంలో, వేట కొనసాగించేటప్పుడు చీకటి అవసరం అయితే తప్ప డెక్ మీద లైటింగ్ ఆపివేయకూడదు. లైటింగ్‌ను ఉంచాలి, తద్వారా ఇది సూచించిన నావిగేషనల్ లైట్ల ప్రభావానికి ఆటంకం కలిగించదు.



రాత్రి సమయంలో, మీరు లంగరు వేసినప్పుడు మరియు కదలకుండా ఉన్నప్పుడు కూడా. పోర్టు ప్రక్క ఎరుపు లైట్, స్టార్‌బోర్డ్ ప్రక్క ఆకుపచ్చ లైట్ మరియు మాస్ట్ పై తెల్లని లైట్ ఉంచండి.

అన్ని పని ప్రాంతాలు పనిని సురక్షితంగా నిర్వహించడానికి అవసరమైన కాంతిని కలిగి ఉండాలి. మెట్ల మార్గాల్లో, సహచర మార్గాల్లో మరియు నిచ్చెనల దగ్గర కూడా తగినంత వెలుతురు ఉందని నిర్ధారించుకోండి.

తాళ్ళు మరియు తీగల నిర్వహణ

కొత్త కాయిల్ నుండి తీసిన కుడి చేతి లే గల తాడును ట్విస్ట్ నిలుపుకోవటానికి లోపలి కౌంటర్ నుండి సవ్యదిశలో (గడియారపు ముల్లు) తీసుకోవాలి.

తాడులలోని కింక్స్ ఎల్లప్పుడూ సరైన కాయిలింగ్ ద్వారా బయటకు తీయాలి - కుడి చేతి తాడు కోసం కుడి చేతి కాయిలింగ్.

వీలైనంత త్వరగా చిక్కు ముడి పడ్డ తాడు లేదా తీగను మార్చండి.

ఒక బ్లాక్ ద్వారా చిక్కు ముడి పడ్డ తాడు లేదా తీగను లాగడం ప్రమాదకరం.


ఒక తాడుపై అకస్మాత్తుగా లేదా కుదుపుతో అధిక భారాన్ని ఉంచకూడదు; ఇది తాడును ఓవర్‌లోడ్ చేసి బలహీనపరుస్తుంది.


మంచిది


మంచిగా
సాధ్యమైన చోట, ముడి స్థానంలో ఒక అతుకు (జాయింట్) వాడాలి. ఎందుకంటే ముడి తాడునుబలహీనపరుస్తుంది.



అన్ని బ్లాక్స్ తగినంత బలం మరియు తాడుకు తగినంత పెద్దదిగా ఉండాలి. కప్పీ యొక్క వ్యాసం తాడుకు అనుకూలంగా ఉండాలి.

తాడు యొక్క సురక్షితమైన పని భారాన్ని తెలుసుకోండి మరియు పరిమితిని మించకూడదు. బరువులు ఎత్తడానికి ఎప్పుడూ పాడైన తీగలు మరియు తాడులను ఉపయోగించవద్దు.


తాళ్ళు, వలలు లేదా ఇతర ఉపకరణాలను సముద్రంలో పారవేయరాదు. వీటివల్ల ఇతర నౌకలకు ప్రమాదం కలిగవచ్చు, దెయ్యం చేపల వేటకు దారితీస్తుంది మరియు నీటిని కలుషితం చేస్తుంది.
ఒక తాడు లేదా వలను వదులుగా పక్కకు విసరకూడదు, ఎందుకంటే ఇది **ప్రొపెలర్‌ను** దెబ్బతీస్తుంది.


ఉపయోగంలో లేనప్పుడు, తాడును చుట్టి కోయిల్ గా చేసి కట్టి ఉంచండి. తద్వారా మీరు వాటిపై నడవరు.



చమురు, గ్యాసోలిన్, పెయింట్ లేదా ఇతర రసాయనాలకు తాడును బహిర్గతం చేయవద్దు.

ఒక తాడును ఎప్పుడూ "మడవకండి" లేదా తీవ్రంగా వంచకండి, ఇది శాఖలను బలహీనపరుస్తుంది.

అంతర్జాతీయ సముద్ర సిగ్నల్ జెండాలు

"నన్ను స్పష్టంగా ఉంచండి; నేను కష్టంతో నౌకను నడుపుతున్నాను ."

"నా గమనాన్ని స్టార్ బోర్డు (కుడి ప్రక్కకు) మారుస్తున్నాను."

" నేను అశక్తుడను; నాతో సంభాషించండి."

చేపలవేట మైదానాలకు సమీపంలో ఉన్న నౌకలకు " నాకు పైలెట్ అవసరం." "నేను వలను లాగుతున్నాను."

"నా గమనాన్ని పోర్ట్ కు (ఎడమ ప్రక్కకు) మారుస్తున్నాను."

"నేను మంటల్లో ఉన్నాను మరియు ప్రమాదకరమైన సరుకును నౌకలో కలిగి ఉన్నాను; నన్ను బాగా స్పష్టంగా ఉంచండి. (లేదా) "నేను ప్రమాదకరమైన సరుకును లీక్ చేస్తున్నాను."

" నేను మీకు తెలియచేయాలి అనుకుంటున్నాను."

"నా నౌక ఆగిపోయినది మరియు నీటికి అనుగుణంగా వెళుతుంది."

"నౌకలోని సిబ్బంది." (తరచుగా పడవల్లోని మనిషి ఓవర్‌బోర్డ్ పోల్‌కు జతచేయబడుతుంది).కి ప్రమాదంగా ఉంది, సెమాఫోర్ జెండాను ఎగురవేయండి.

చేపలవేట నౌకలు "నన్ను స్పష్టంగా ఉంచండి. స్పష్టంగా ఉంచండి; నేను రెండు వలలు లాగటం లో (పైర్ ట్రాలింగ్) నిమగ్నమై ఉన్నాను."

" నాకు సహాయం కావాలి."

" నాకు వైద్య సహాయం కావాలి."

"నేను నా యాంకర్‌ను వదులుతున్నాను."

చేపలవేట మైదానాలకు సమీపంలో ఉన్న నౌకలకు "నాకు టగ్ అవసరం." "నేను వలను వదులుచున్నాను."

అధ్యాయం 2

వ్యక్తిగత భద్రత

వ్యక్తిగత భద్రత

బరువులు, పైకి ఎత్తిన బూమ్‌లు, డెరిక్స్ మరియు క్రేన్‌ల క్రింద ఎప్పుడూ నిలబడకండి. బరువు ఎత్తడానికి పాడైన వైర్లు మరియు తాడులను ఉపయోగించవద్దు.

బరువులు సరిగా భద్రపరచబడకపోతే తప్ప, దగ్గరగా నిలబడవద్దు.

ధారుడ్యం గల వైర్లు మరియు తాళ్ల మీద నిలబడటం మానుకోండి. తెగినప్పుడు టెన్షన్ ఉండటం వల్ల అవి లాగిన దిశగా కదిలి శరీరానికి హాని కలిగిస్తాయి.



ధారుడ్యం గల వైర్ లేదా తాడు మీద నిలబడకండి. అది జరిగితే మీరు గాయపడవచ్చు.

ఎత్తులో పనిచేసేటప్పుడు భద్రతా బెల్ట్ ఉపయోగించండి. మీరు జారిపోతే, మీ భద్రతా బెల్ట్ మిమ్మల్ని పడకుండా చేస్తుంది.





ఫ్లిప్-ఫ్లాప్స్ ధరించవద్దు; డెక్ మీద జారకుండా ఉండటానికి సరైన పాదరక్షలను ఉపయోగించండి.



పాక్షికంగా తెరచి ఉన్న హాచ్ కవర్లు లేదా మ్యాన్‌హోల్స్‌పై అడుగు పెట్టవద్దు. కవర్ జరిగితే, మీరు పైనుండి క్రింద పడవచ్చు.





తాళ్ళు లేదా వైర్లతో పనిచేసేటప్పుడు చేతి తొడుగులు ధరించండి.



రన్నింగ్ ఇంజిన్‌లలో మరమ్మతులు లేదా సర్దుబాట్లు ఎప్పుడూ చేయవద్దు.

కదిలే నౌక ముందు భాగం నుండి పెద్ద భారీ చేపలను ఎత్తడం మానుకోండి. చేపను ఎత్తేముందు మీరు నిలబడి ఉన్న స్థానం నుండి నౌక వెనుక భాగానికి చేపను వదలండి. ఇలా చేయడంవలన ఏ కష్టం లోనైనా చేపను నౌక కదలికతో ఉంచుతుంది.

పడి పోకుండా ఉండటానికి రైలింగ్‌పై కూర్చోవద్దు.


రాత్రి లేదా సముద్రంఅల్లకల్లోలంగా ఉన్న సమయంలో ఒంటరిగా డెక్‌లోకి వెళ్లవద్దు. భారీ వాతావరణం లేదా పని పరిస్థితులు అవసరమైనప్పుడు, సిబ్బంది తమను తాము పడకుండా కాపాడుకోవడానికి భద్రతా దుస్తులను ధరించాలి.

మీరు ఇంధన ట్యాంకులను తెరిచినప్పుడు మంచి వెలుతురు ఉందని నిర్ధారించుకోండి. ఇంధన ట్యాంక్ పొగలు ఆరోగ్యానికి చెడ్డవి మరియు ప్రమాదకరమైనవి. ఎక్కువ కాలం మూసివేయబడిన టాంక్ లో కార్బన్ మోనాక్సైడ్ వంటి విష వాయువులు కనిపిస్తాయి.



కిరణాలు, ఎగిరే కణాలు మరియు చికాకు కలిగించే ఆవిర్లు నుండి మీ కళ్ళను రక్షించుకోడానికి, లోహపు పని, వెల్డింగ్ మరియు పెయింటింగ్ చేసేటప్పుడు తగిన కంటి-గార్డు ధరించండి. మీ కళ్ళను రక్షించడానికి వెల్డింగ్ చేసేటప్పుడు నల్ల అద్దాలు ధరించండి. గాయాలు కాకుండా చేతులను రక్షించడానికి చేతి తొడుగులు ధరించండి.







తాడు లేదా తీగ యొక్క బిట్లో నిలబడవద్దు. అకస్మాత్తుగా బిగించినప్పుడు, తీవ్రమైన గాయం సంభవించవచ్చు.



ఒక తాడు యొక్క మందగింపును పెంచేటప్పుడు లేదా తీసుకునేటప్పుడు, బొల్లార్డ్ నుండి స్పష్టమైన దూరంతో తాడును ఎల్లప్పుడూ పట్టుకోండి.

డెక్ మీద లేదా నిచ్చెనలపై పరుగెత్తకండి. మీరు జారిపోయే లేదా పడిపోయే అవకాశం ఉంది, ఎప్పుడూ దూకకండి. నౌక లోకి ఎక్కేటప్పుడు లేదా బయలుదేరేటప్పుడు ఎల్లప్పుడూ నిచ్చెన లేదా గ్యాంగ్ వే ఉపయోగించండి.





నిచ్చెన లేదా మెట్లు ఎక్కేటప్పుడు, మీ ముందు భాగాన్ని నిచ్చెన లేదా మెట్ల ఎదురుగా ఉంచండి, గ్రాబ్ పట్టాలను గట్టిగా పట్టుకోండి. మీరు వేసే ప్రతి అడుగును మీరు చూడగలుగుతారు. భారీ రోలింగ్ సమయంలో కూడా మీ సమతుల్యతను కాపాడుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది. నిచ్చెన ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు దానికి ఎదురుగా ఉండండి.



డెక్ క్రింద ఉన్న ఐస్ కంపార్ట్మెంట్ లేదా ఫ్రీజర్లోకి వెళ్ళినప్పుడు, మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి సరైన దుస్తులు, బూట్లు, చేతి తొడుగులు మరియు హెల్మెట్ ఉపయోగించండి.



ప్రత్యక్ష సూర్యకాంతికి మీ శరీరాన్ని బహిర్గతం చేయవద్దు. అల్ట్రా వైలెట్ కిరణాలకు ఎక్కువగా గురికావడం వల్ల చర్మ సమస్యలు లేదా క్యాన్సర్ కూడా రావచ్చు.



ఎండాకాలంలో సన్ గ్లాసెస్ ధరించండి, ఎందుకంటే ఎండకు నిరంతరం గురికావడం కళ్ళకు హాని. టోపీ, పొడవాటి స్లీవ్ ఉన్న బట్టలు ధరించండి మరియు సన్ క్రీంను తరచుగా వాడండి.

మీ వెన్నెముకను మాత్రమే వంచి ఎప్పుడూ భారీ బరువులు ఎత్తకండి. బదులుగా, మీ మోకాళ్ళను సగం-కూర్చోన్న స్థానం నుంచి కొంచెం దూరంగా ఉంచి బరువును సరిగ్గా పట్టుకోండి, మీ వెనుకభాగాన్ని నిటారుగా ఉంచండి మరియు బరువుతో నిలబడండి. ఇది వెన్నునొప్పిని నివారిస్తుంది, ఇది తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది.


తలుపులు మరియు కిటికీలు మూసి ఉన్నట్లు నిర్ధారించుకోండి. రోలింగ్ మరియు పిట్చింగ్ సమయాలలో ఇవి ఊగుతూ గాయానికి కారణం కావచ్చు.


ఎల్లప్పుడూ మీ చేతులను జాగ్రత్తగా చూసుకోండి మరియు సాధ్యమైన గాయాల నుండి వాటిని రక్షించండి.

ఎలక్ట్రికల్ వైర్లు మరియు ఫిట్టింగ్లను నిర్వహించేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోండి. ఎలక్ట్రికల్ సిస్టమ్స్‌లో పనిచేసే ముందు సిబ్బందికి సమాచారం ఇవ్వండి.

మెరుపులు ఉన్నప్పుడు ఓపెన్ డెక్ మీద నిలబడకండి. మీ శరీరం ద్వారా మెరుపు కాలిపోవడానికి భూమికి ఎత్తైన ప్రదేశం గా ఉంటారు. వీల్ హౌస్ లోపల ఎల్లప్పుడూ ఉండండి, తద్వారా దాని పైకప్పుమిమ్మల్ని కవచంలా కాపాడుతుంది.



శుభ్రమైన పొడి మరియు చక్కనైన దుస్తులను వీలైనంత వరకు ధరించండి. కదిలే పరికరాల కింద పనిచేసేటప్పుడు లేదా పడిపోయే వస్తువుల కింద పనిచేసేటప్పుడు హార్డ్ టోపీ లేదా హెల్మెట్ ధరించండి.

ప్రమాదవశాత్తు కోతలు మరియు రాపిడిలను నివారించడానికి మీ సీమాన్ కత్తిని ఎల్లప్పుడూ కవర్‌లో ఉంచండి.



తలుపుల ద్వారా ప్రవేశించేటప్పుడు ఎల్లప్పుడూ మీ తలని గుర్తుంచుకోండి. నౌకలో గుమ్మాలు దేశీయ వాటి కంటే చిన్నవిగా ఉంటాయి.





హోల్డ్స్ లేదా హాచ్‌లలో తగినంత వెలుతురు ఉంటే తప్ప లోనికి వెళ్లవద్దు. సాధారణ లైటింగ్ తో పాటు అదనంగా, ఇంజిన్ గదిలో మరియు వీల్ హౌస్‌లో అత్యవసర లైట్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి.

మద్యం అధికంగా వాడటం లేదా మాదకద్రవ్యాల దుర్వినియోగం నౌక మరియు సిబ్బంది భద్రతకు ముప్పు. ఇంట్లో తయారుచేసిన బలమైన మద్య పానీయాలు లేదా అక్రమ స్పిరిట్ ను సేవించటం వల్ల చాలా మరణాలు సంభవించాయి.



హ్యాండిల్ పట్టుకొని ఏదైనా పదునైన సాధనం లేదా వస్తువును అందించవద్దు. ఎల్లప్పుడూ పదునైన భాగాన్ని మీరు పట్టుకొని వేరే వారికి అందించండి.





మీ వైపు కత్తికి ఎదురుగా కఠినమైన వస్తువులను లేదా ఎరను ఎప్పుడూ కత్తిరించవద్దు. మీ శరీరానికి దూరంగా ఉంచి కోయండి.







వైరస్ దాడిని నివారించడానికి ఫిషింగ్ ట్రిప్‌కు వెళ్ళే ముందు మీరే టీకాలు వేయించుకోండి.

మీరు కటినమైన పరిస్థితిలో ఉన్నప్పటికీ సముద్రపు నీటిని ఎప్పుడూ తాగకూడదు. సముద్రపు నీరు తాగడం కంటే, తాగునీరు లేకుండా ఎక్కువ కాలం జీవించవచ్చు.

టైట్ గా ఉన్న దుస్తులను ధరించండి, ఇవి వించెస్ లేదా యంత్రాలలో చిక్కుకునే అవకాశం తక్కువ. విప్పిన బటన్లు వలలు మరియు ఇతర చేపలవేట ఉపకరణాలలో చిక్కుకోవచ్చు. ప్రమాదాన్ని తగ్గించడానికి వాటిని టేప్ తో కట్టండి.

పొడవాటి జుట్టును టోపీ కింద పెట్టి ఉంచండి. దీనివల్ల జుట్టు తక్కువగా ఉండి పుల్లీలు, విన్చెస్ మరియు ఇతర పరికరాలలో చిక్కుకోదు.


ఉంగరాలు మరియు కడియాలు ధరించడం మానుకోండి. అవి తాళ్ళలో, వలలు మరియు ఇతర ఉపకరణాలలో చిక్కుకోవచ్చు.


ఇంజిన్ రూమ్ హాచ్ కవర్ తెరిచినప్పుడు జాగ్రత్త వహించండి. కొన్ని పడవలలో, ఇంజిన్ గదికి ప్రవేశం వసతి ప్రాంతం నుండి ఉంటుంది. అందువల్ల, మీరు దానిని చూడలేకపోతే ఓపెనింగ్ ద్వారా ఇంజిన్ గదిలోకి సులభంగా పడవచ్చు.


పైభాగంలో పనిచేసేటప్పుడు పనిముట్లు మరియు రంగు డబ్బాలు కట్టి ఉంచండి, తద్వారా అవి పడిపోకుండా మరియు క్రింద ఉన్నవారికి గాయాలు కావు.


మిమ్మల్ని పిలిస్తే తప్ప ఇతరుల పనిలో జోక్యం చేసుకోవద్దు. పని ప్రదేశాలలో ఉన్నప్పుడు తగిన దుస్తులు ధరించండి.



మీ చేతులతో ఒక తాడును ఒక కప్పికి మార్గనిర్దేశం చేయడానికి ఎప్పుడూ ప్రయత్నించవద్దు. లివర్ ఉపయోగించండి. కదిలే తీగను ఎప్పుడూ పట్టుకోకండి.



మీ పని సమయం అయిన తరువాత, మీరు ఆ ప్రాంతానికి దూరంగా ఉన్నారని నిర్ధారించుకోండి.

పెద్ద చేప సజీవంగా ఉన్నప్పుడు దానిని నియంత్రించడానికి ప్రయత్నించవద్దు. చేపలు చంపబడిన తరువాత కూడా సొర చేప నోరు కొంత సమయం వరకు ప్రమాదం. ఉలవలు. తోక మధ్యలో ఒక విషపూరిత ముల్లు కలిగి ఉంటాయి. ఆ ముల్లు గుచ్చుకోవడం వల్ల ప్రాణాంతకం కావచ్చు.



ముళ్ళ చేపలను తినవద్దు, అవి విషపూరితం కావచ్చు.
పొలుసులతో కప్పబడిన చేపలు తినడానికి సురక్షితం.

వట్టి చేతులతో నీటిలో తేలియాడే జెల్లీ ఫిష్ లేదా ఇతర జీవులను తాకవద్దు.
తాకినప్పుడు అవి చర్మాన్ని చికాకు కలిగిస్తాయి.


చేపలను కోసేటప్పుడు జాగ్రత్త వహించండి. పదునైన చేప ఎముకలు, దంతాలు మరియు రెక్కలు ప్రమాదకరంగా ఉంటాయి.


సన్ గ్లాసెస్ లేదా సేఫ్టీ గ్లాసెస్ ధరించడం ద్వారా మీ కళ్ళను ఎగిరే చేపల గేలాల నుండి రక్షించుకోండి.


ఎప్పుడూ భారీ చేపలను ఎత్తకండి, వించ్ లేదా టాకిల్ ను ఉపయోగించండి.





పెద్ద స్తంభింపచేసిన చేపలను నిర్వహించేటప్పుడు భద్రతా బూట్లు ధరించండి.

సిబ్బంది భద్రత మరియు ఆరోగ్యం

- యజమాని యొక్క ప్రతినిధిగా, కెప్టెన్ పై, సిబ్బంది యొక్క భద్రత, ఆరోగ్యం మరియు ఫిషింగ్ నౌక యొక్క సురక్షితమైన ఆపరేషన్ కోసం పూర్తి బాధ్యత ఉంటుంది.
- నౌకలోని సభ్యులు, యజమాని, కెప్టెన్ మరియు ఇతర సిబ్బందితో కలసి వారి స్వంత ఆరోగ్యం మరియు భద్రతతో పాటు ఇతర సిబ్బంది మరియు నౌకలో ఉన్న ఇతర వ్యక్తుల ఆరోగ్యం మరియు భద్రతకు సహకరించాలి.
- మందులు వాడుతున్న సిబ్బంది ఎవరైనా ఉంటే, వారు తప్పనిసరిగా ఫిషింగ్ ట్రిప్ కు సరిపోయే అవసరమైన వైద్య సామాగ్రిని తీసుకోవాలి.
- క్రూ సభ్యులు సముద్రంలో తమ బసకు ఆటంకం కలిగించే ఎటువంటి అవాంతరాలు లేకుండా ఉండాలి.
- అనారోగ్యంతో ఉన్నట్లు అనుమానించబడిన ఏ సిబ్బందినైనా ఫిషింగ్ ట్రిప్ కోసం నమోదు చేయకూడదు.
- సిబ్బంది సభ్యులు అందరూ కెప్టెన్ మరియు వారి సహచరులకు కొన్ని రకాల చికిత్సలకు (ఏదైనా ఉంటే) మరియు ఇతర వైద్య అవసరాలకు సంభందించిన అలెర్జీ ల గురించి తెలియజేయాలి.

నౌక నుంచి పడకుండా జాగ్రత్తలు

- నౌక నుండి సముద్రంలో పడిపోవటం ప్రాణాపాయానికి ప్రధాన కారణం కనుక ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండండి.
- కోర్సు లేదా వేగం మారిన సందర్భంలో, సిబ్బందిని హెచ్చరించండి, ఎందుకంటే కదలికలో మార్పు వారికి తెలియదు.
- చెడు వాతావరణంలో సిబ్బంది పడిపోకుండా లేదా కొట్టుకుపోకుండా నిరోధించడానికి నౌక క్లాసు మరియు పరిమాణానికి తగినట్లుగా లైఫ్‌లైన్‌లను ఏర్పాటు చేయాలి. మ్యాన్‌రోప్‌లతో లైఫ్‌లైన్‌లను వర్కింగ్ డెక్‌పై కట్టి ఉంచాలి.
- పడిపోయే ప్రమాదం లేదా నౌక నుండి పడే ప్రమాదం ఉన్న చోట పని చేసినప్పుడు, లేదా చెడు వాతావరణంలో డెక్‌పై పని చేసినప్పుడు, భద్రతా రేఖతోజత చేయబడిన భద్రతా సామగ్రిని ఉపయోగించాలి. నౌక నుండి పడకుండా ఉండటానికి భద్రతా రేఖ యొక్క పొడవును సర్దుబాటు చేయాలి. భద్రతా జీను మరియు భద్రతా లైనులను ఉపయోగించలేకపోతే, వాటికి బదులుగా లైఫ్ జాకెట్ లేదా భద్రతా పని చొక్కాను ఉపయోగించండి.
- ఓడ నడుస్తున్నప్పుడు బయట పని ఖచ్చితంగా అవసరమైనప్పుడు మాత్రమే చేపట్టాలి. అటువంటి పని జరగడానికి ముందు అవసరమైన భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలి.



ప్రాణ రక్షక ఉపకరణాలు

డెక్ మీద పనిచేసేటప్పుడు మీ లైఫ్ జాకెట్ ధరించండి.

లైఫ్ జాకెట్‌తో నీటిలో మీ మనుగడ అవకాశాలు చాలా ఎక్కువ.

లైఫ్ జాకెట్లు సులభంగా అందుబాటులో ఉండాలి మరియు వాటి స్థానాన్ని స్పష్టంగా సూచించాలి.

నౌక నుండి పడిపోయిన వ్యక్తిని సులభంగా పైకి తేవడానికి లైఫ్ రింగులు నౌకలో అందుబాటులో ఉండాలి. సొంతంగా వెలిగే లైట్ లేదా తేలికపాటి లైఫ్‌లైన్‌తో అమర్చిన లైఫ్ రింగ్‌ను సిద్ధంగా ఉంచండి.



రాడార్ రిఫ్లెక్టర్ మిమ్మల్ని సమీపించే నౌక రాడార్‌లో ముందుగానే మిమ్మల్ని చూడటానికి అనుమతిస్తుంది. ఇది మిమ్మల్ని మరియు మీ వలలు మరియు లైనులను నివారించడానికి తగిన సమయాన్ని ఇస్తుంది. వాటిపై వెళ్ళితే దెబ్బతింటుంది. నౌకపై స్థిరపడిన రాడార్ రిఫ్లెక్టర్ అత్యవసర పరిస్థితుల్లో మీ నౌకను గుర్తించడం రెస్క్యూ నౌకలకు సులభతరం చేస్తుంది.



డైవ్ ఫిషింగ్ భద్రత

స్కూబా లేదా ఉపరితల-సరఫరా డైవింగ్ గేర్‌ను ఉపయోగించే చిన్న తరహా మత్స్యకారులకు వారి డైవింగ్ కార్యకలాపాలకు అవసరమైన పరికరాలు మరియు విధానాల వాడకంలో శిక్షణ ఇవ్వాలి.

అన్ని డైవింగ్ కార్యకలాపాల కోసం, ఎంతమంది కనీస సిబ్బంది అవసరమో తెలుసుకోవాలి. డైవింగ్ సూపర్‌వైజర్ ఆ ప్రదేశంలో ఉండి నియంత్రణలో ఉంచాలి.

ఇతర అవసరాలు:

1. యజమానులు తమ డైవర్ల కు డైవింగ్ గేర్‌ను ఎలా ఉపయోగించాలోఅనే అంశంపై పూర్తి శిక్షణ ఇవ్వాలి.
2. డైవింగ్ పురోగతిలో ఉన్నప్పుడు, అవసరమైతే, అత్యవసర సహాయం అందించడానికి వేరొక డైవర్ ని అన్ని సమయాలలో డైవ్ సైట్లో ఉంచాలి. స్టాండ్ బై డైవర్ తప్పనిసరిగా ఒక నిమిషం లోపు నీటిలోకి ప్రవేశించగలగాలి.
3. డైవింగ్ ఆపరేషన్ల కోసం ఉపయోగించే ప్రతి నౌకలో అత్యవసర సేవలతో వాయిస్ సంపర్కాన్ని అనుమతించడానికి రేడియో లేదా టెలిఫోన్ ఉండాలి.
4. డైవింగ్ నౌకలలో అవసరమైన అన్ని ప్రథమ చికిత్స పరికరాలు ఉండాలి, ఇందులో ఆక్సిజన్ థెరపీ యూనిట్ కూడా ఉండాలి. ప్రతి డైవర్ కృత్రిమ శ్వాసక్రియ (సిపిఆర్) మరియు ఆక్సిజన్ థెరపీలో అర్హత సాధించాలి.
5. డైవింగ్ సూపర్‌వైజర్ మరియు డైవర్ రెండూ వేర్వేరు డైవింగ్ లాగ్‌లను ఉంచాలి. లాగ్‌లో పరికరం మరియు గ్యాస్ మాధ్యమం, ఎన్ని సార్లు, గరిష్ట లోతు, ఉపరితల విరామం, ఉపయోగించిన డీకంప్రెషన్ పట్టికలు, తేదీలు మరియు వ్యాఖ్యలు ఉండాలి. డైవింగ్ సూపర్‌వైజర్ లాగ్ ను డైవ్ తరువాత యజమాని నింపాలి.
6. డైవింగ్ కార్యకలాపాలలో నిమగ్నమైన నౌకలు అంతర్జాతీయ కోడ్ "ఆల్ఫా" ని ప్రదర్శించాలి లేదా ఎగురవేయాలి. డైవింగ్ ఆపరేషన్ పురోగతిలో ఉన్నప్పుడు మాత్రమే ఈ జెండాను ప్రదర్శించండి మరియు డైవర్లు అందరూ బయటకు వచ్చిన తరువాత జెండాను తొలగించండి.

7. ప్రతి డైవ్ నౌకలో కోస్ట్ గార్డ్, మెడికల్ ఎయిర్‌లిఫ్ట్, నేవీ మరియుడైవింగ్ మందులతో పరిజ్ఞానం ఉన్న వైద్యులు అత్యవసర సేవలకు సిఫారసు గదులతో సమీపంలోని సౌకర్యాల ప్రదేశాలు మరియు టెలిఫోన్ నంబర్ల జాబితా ఉండాలి.
8. 40 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల డైవర్లను డైవింగ్ వైద్యం లో పరిజ్ఞానం మరియు సమర్థ వైద్యునిచే కనీసం సంవత్సరానికి ఒకసారి పరీక్షింపచేయాలి. 40 ఏళ్లలోపు డైవర్లను ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పరీక్షించాలి. ప్రతి డైవ్ తరువాత డైవర్లు కనీసం 24 గంటలు మెడికల్ అలర్ట్ ట్యాగ్ ధరించాలి. ఈ ట్యాగ్‌లు ధరించినవారు డికంప్రెషన్ అనారోగ్యం వంటి డైవింగ్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది.
9. ఒక నిచ్చెన నీటిలో చాలా దూరం విస్తరించాలి, తద్వారా ఒక యాతగాడు సులభంగా పడవపైకి ఎక్కవచ్చు.

10. మీరు ఉపరితలంపైకి చాలా వేగంగా రాకుండా జాగ్రత్త వహించండి, ఎందుకంటే ఇది డికంప్రెషన్ అనారోగ్యానికి కారణం కావచ్చు.

11. ప్రతి డైవర్ తప్పనిసరిగా బడ్డీ డైవర్‌తో లేదా ఉపరితలం లోని లైఫ్‌లైన్స్, కట్టలు లేదా వాయిస్ కమ్యూనికేషన్ ద్వారా స్థిరంగా ఉండాలి.

12. డైవర్స్ అనుకొన్న గరిష్ట ప్రణాళిక సమయం కంటే ఎక్కువ సేపు లోతులో ఉండకూడదు.

13. స్కూబా డైవర్లు 40 మీటర్లు (130 అడుగులు) కంటే లోతుగా డైవ్ చేయకూడదు.

14. స్కూబా సిలిండర్లను ప్రతి సంవత్సరం అంతర్గతంగా తనిఖీ చేయాలి. ప్రతి ఐదు సంవత్సరాలకు సిలెండర్ల హైడ్రోస్టాటిక్ ను పరీక్షించాలి.

15. స్కూబా డైవర్స్ కనిష్టంగా, డైవింగ్ సూపర్‌వైజర్ పేర్కొన్న విధంగా కింది పరికరాలను ఉపయోగించాలి:

- శీఘ్ర-విడుదల జీను మరియు ప్రెజర్ గేజ్‌తో స్కూబా యూనిట్
- ఫేస్ మాస్క్ మరియు స్నార్కెల్
- ఈత రెక్కలు మరియు / లేదా బూట్లు
- తడి సూట్ లేదా పొడి సూట్
- తొడుగులు
- డైవింగ్ కత్తి
- డెప్త్ గేజ్, సబ్మెర్సిబుల్ ప్రెజర్ గేజ్ మరియు దిక్సూచి
- తేలిక నియంత్రణ పరికరం – BCD
- రెండు మౌత్ పీసులతో ఎయిర్ సిలిండర్ (స్కూబా ట్యాంకులు) మరియు రెగ్యులేటర్.
- నీటి కింద సమయాన్ని తెలిపే వాటర్ వాచ్ లేదా డైవ్ కంప్యూటర్.
- శీఘ్ర విడుదల కట్టుతో బరువు బెల్ట్
- నీటి కింద ఫ్లాష్‌లైట్.
- ఉపరితలాన్ని సూచించే సిగ్నల్ / భోయా (SMB) కిట్.

16. ఉపరితలంలో సరఫరా చేసే డైవర్లు సురక్షితమైన డైవింగ్‌ను నిర్ధారించడానికి వాటి లోతు మరియు సమయ పరిమితులను తెలుసుకోవాలి.

17. ఉపరితలం సరఫరా చేసే డైవర్స్‌లో డైవర్స్ టెండర్ ఉండాలి.

18. ప్రతి డైవర్ యొక్క ఎయిర్ లైన్‌లో ప్రెజర్ గేజ్ మరియు ప్రత్యేక వాల్వ్ ఉండాలి. గేజ్ వాల్వ్ నుండి దిగువకు ఉండాలి.

19. సరఫరా గొట్టం లేదా హెల్మెట్‌పై అనవసరమైన ఒత్తిడిని నివారించడానికి ఉపరితల-సరఫరా గొట్టాలను లైఫ్ లైన్లతో జతచేయాలి. లైఫ్ లైన్స్ తప్పనిసరిగా 16 మిమీ వ్యాసం కలిగి ఉండి పాలీప్రొపైలిన్ లేదా సమానమైన సింథటిక్ ఫైబర్తో తయారు చేయబడాలి. డైవర్స్ ఉపరితలం సరఫరాకు రూపకల్పన చేసిన చేసే డైవింగ్‌కు అనువైన గొట్టాలను మాత్రమే ఉపయోగించాలి.

అధ్యాయం 3

స్థిరత్వం

స్థిరత్వం



వాస్తవానికి వాడుకోకపోతే అన్ని నీటితో నిండిన తలుపులు మూసివేయండి.

ముఖ్యంగా కఠినమైన వాతావరణం అంచనా వేసినప్పుడు ఈ నీటితో నిండిన తలుపులు సురక్షితంగా మూసివేయబడ్డాయని నిర్ధారించుకోండి.

బ్లాక్ చేయబడిన వదులు పోర్టులు నౌక యొక్క స్థిరత్వానికి తీవ్రమైన ప్రమాదం కలిగిస్తాయి.



కఠినమైన వాతావరణం ఉన్న సమయంలో డెక్‌లోకి వచ్చే సముద్రపు నీటిని త్వరగా బయటకు పోయేలా చేయడానికి అన్ని ఫ్రీయింగ్ పోర్ట్ లు తెరిచి ఉన్నాయని నిర్ధారించుకోండి.



నౌక ఓవర్లోడ్ కాకుండా చూసుకోండి. భారీ బరువులు వీలైనంత తక్కువగా ఉంచే పద్ధతిని నిర్వహించండి. ఇది ఓడ యొక్క స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుంది మరియు మునిగే అవకాశాన్ని తక్కువ చేస్తుంది.



నౌకలో పొడిగింపులు, వీల్ హౌస్ మార్పులు మరియు ట్యాంక్ పున: రూపకల్పన వంటి పెద్ద మార్పులు చేయవద్దు. ఇవి ఓడ యొక్క స్థిరత్వాన్ని తగ్గిస్తాయి.



అన్ని డాగ్ లను (డోర్ హ్యాండిల్స్) క్రమం తప్పకుండా తనిఖీ చేయండి మరియు గ్రీజు చేయండి.

అన్ని బల్క్‌హెడ్‌లు నీరు టైట్ గా ఉండేలా చూసుకోండి.



చేపల వేట ప్రాంతానికి మరియు తిరిగి నౌకాశ్రయానికి వెళ్ళడం నౌక యొక్క స్థిరత్వాన్ని కాపాడుతుంది

